## పిల్లల కొరకు బైబిలు

### బహుమతులు

# యెషయా భవిష్యత్తును చూచుట



వ్రాసిన వారు: Edward Hughes

వివరించిన వారు: Jonathan Hay

దత్తత చేసుకున్న వారు: Mary-Anne S.

అనువాదము చేసినవారు: Paul Prabhakar P.

సమర్పించు వారు: Bible for Children

www.M1914.org

BFC
PO Box 3
Winnipeg, MB R3C 2G1
Canada

©2015 Bible for Children, Inc.

అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.

దేవుని సందేశాన్ని ప్రజలకు తెలియజేయడం ప్రవక్తగా యెషయా యొక్క బాధ్యత.



ప్రజలు దేవుని మాటలు వినుటకు ఆసక్తి చూపనప్పటికి, యెషయా దేవుని గురించి ప్రకటించడం మానలేదు. నలుగురు రాజుల కాలములో యెషయా దేవుని వర్తమానమును ప్రకటించాడు.



రాజైన ఉజ్జియా యెరూషలేములోనుండి యూదా రాజ్యమును పరిపాలించాడు. ప్రారంభములో తాను దేవుని దృష్టికి యదార్ధముగా ప్రవర్తించుటను బట్టి దేవుడు ఉజ్జియాను ఆశీర్వదించాడు. కాని తాను స్థిరపడిన తరువాత అతడు హృదయమందు గర్వించి చెడిపోయాడు. అతనికి కుష్ఠరోగము వచ్చి మరణించువరకు ఒంటరిగా జీవించాల్సి వచ్చింది.



ఉజ్జియా అరవై సంవత్సరములు రాజ్యమును పరిపాలించాడు. అతడు చనిపోయిన తరువాత అతని కుమారుడైన యోతాము రాజుగా చేయబడి పదిహేడు సంవత్సరములు పరిపాలించాడు. యెషయా మరియు ఇతర ప్రవక్తల ద్వారా దేవుడు చెప్పిన మాటలను విని లోబడినందున దేవుడు యోతామును ఆశీర్వదించాడు.



యోతాము కుమారుడైన ఆహాజు ఇరవై ఒక్క ఏండ్ల వాడై రాజ్యమును ఏలనారంభించి పదహారు సంవత్సరములు యెరూషలేమును పరిపాలించాడు. ఆహాజు దేవునిని పట్టించుకొనక విగ్రహములను అన్యదేవతలను పూజించి ప్రజలను దేవునికి దూరముగా తీసుకెళ్లాడు. యెషయా హెచ్చరించినప్పటికి అతడు పట్టించుకొనలేదు. అతడు ముప్పై ఐదు సంవత్సరముల వయస్సులోనే మరణించాడు.





తరువాత రాజుగా వచ్చిన హిజ్కియాను దేవుడు ఆశీర్వదించాడు. అతడు దేశములోనుండి అన్య దేవతా విగ్రహములను తొలగించి నిజ దేవునికి ప్రార్ధించాడు. శత్రుసైన్యము యూదారాజ్యముపై దాడి చేసినప్పుడు హిజ్కియా తాను బలహీనుడనని తెలుసుకొని దేవుని సహాయము కొరకు ప్రవక్తయైన యెషయాను ప్రార్ధించమని చెప్పాడు.

యెషయా ఈ వర్తమానమును రాజు వద్దకు పంపించాడు. "దేవుడు సెలవిచ్చునదేమనగా: శత్రువుని చూచి భయపడకుము....నేను అతనిని కూలజేయుదును..." ఆ తరువాత దేవుడు శత్రుసైన్యమంతటిని సంహరించి ఆరాజు యుద్ధము చేయకుండానే తన దేశమునకు తిరిగి వెళ్లునట్లుచేశాడు.



తనచుట్టు
ఉన్నవారు
దేవుని
గురించి
ఎక్కువగా



ఆలోచించకపోయినప్పటికి,
యెషయా మాత్రము
దేవుని గురించి ఎక్కువగా
తలపోసేవాడు.
ఒక దినమున
యెషయా దర్శనములో
మహిమలో ఉన్న దేవుని
చూచాడు. దర్శనము
కలలో
వచ్చేదికాదు,
అది
ప్రార్థించేటప్పుడు
వచ్చేది.

ఆ దర్శనములో "నేను ఎవని పంపెదను?" అని దేవుడు అడిగాడు. అప్పుడు యెషయా- చిత్తగించుము నేనున్నాను నన్ను పంపుము అని దేవునితో చెప్పాడు. దేవుడు చెప్పే ప్రతిపనిని చేయుటకు మరియు దేవుడు పంపించే ప్రతిచోటుకు వెళ్లడానికి యెషయా సిద్ధముగా ఉన్నాడు.



బహుశా యెషయా దేవుడు తనను దేవునిమాటలను ఇంతవరకు విననివారియొద్దకు పంపుతాడని అనుకొన్నాడేమో. కాని దేవుడు యెషయాను తన సొంత ప్రజల యొద్దకు పంపాడు. వారి పాపముల విషయమై దేవుడు కోపముగా ఉన్నాడని యెషయా వారికి ప్రకటించాలి.



యెషయా- ప్రజలకు తమ పాపములనుండి విడిపించి శత్రువులనుండి రక్షించే ఒక అద్భుతమైన బలమైన విమోచకుని గురించి చెప్పవలసిన కొన్ని విషయాలు ఉన్నాయి.



యూదులు అతనిని మెస్సీయ అని పిలిచారు. దేవుడు మెస్సీయను పంపుతాడని కొందరు ఎదురుచూచినప్పటికి కొందరు ప్రజలు మాత్రము మెస్సీయ ఎన్నటికి రాడని అనుకొన్నారు.





యెషయా మెస్సీయ
గురించి చెప్పిన
విషయాలన్ని
యెషయా గ్రంథములో
వ్రాయబడ్డాయి.
జరగబోవు
విషయములను వందల
సంవత్సరములకు
ముందే యెషయా
వ్రాసినప్పటికి అతడు
మెస్సీయ గురించి
వ్రాసిన ప్రతిమాట
తరువాతి కాలములో
నెరవేరుతుంది.

ప్రభువు తానే ఒక సూచన చూపుతాడని యెషయా
ప్రజలకు బోధించాడు. యెషయా
వారితో- "కన్యక గర్భవతియై
కుమారుని కని
అతనికి



ఇమ్మానియేలను పేరు పెట్టును" చెప్పాడు.
యెషయా దేవుడు పంపబోయే మెస్సీయ
గురించి మాట్లాడుతున్నాడని
ప్రజలు అర్ధము చేసుకొన్నారు,



ఎందుకనగా కన్యక
కుమారుని కనలేదు
మరియు ఇమ్మానియేలు
అనగా దేవుడు మనకు
తోడుగా ఉన్నాడని అర్ధం.



"ఏలయనగా మనకు శిశువు పుట్టెను
మనకు కుమారుడు అనుగ్రహింపబడెను
ఆయన భుజములమీద
రాజ్యభారముండును. ఆశ్చర్యకరుడు
ఆలోచనకర్త బలవంతుడైన దేవుడు
నిత్యుడగు తండ్రి సమాధానకర్తయగు
అధిపతి అని అతనికి పేరు పెట్టబడును.
ఈ దేవుని వాగ్దానము తప్పకుండ
నెరవేరుతుందని యెషయాకు తెలుసు.
ఈ సంగతులు ముందుగానే జరిగినట్లు
యెషయా వ్రాశాడు. దీనినే ప్రవచనము
అంటారు.

మెస్సీయ గొప్పవాడై గొప్ప కార్యములు చేస్తాడని యెషయా చెప్పాడు. ఈ మెస్సీయ శ్రమలు అనుభవించి మరణమునకు అప్పగింపబడతాడనే విషయాన్ని ప్రజలకు ప్రకటించమని దేవుడు యెషయాకు ఆజ్ఞాపించాడు. బలవంతుడు మరియు గొప్పవాడైన మెస్సీయ ఏ విధముగా బలహీనుడిగా మారి మరణిస్తాడో అను విషయము యెషయాకు అర్థము కాకపోయియుండవచ్చు. అయితే యెషయా దేవుని ప్రశ్నించక దేవుని మాటలను ప్రజలకు ప్రకటించాడు. యెషయా చెప్పిన ప్రవచనములను దేవుడు ఖచ్చితముగా నెరవేరుస్తాడు.



యూదా జనులకు మాత్రమేగాక అన్యజనులకు కూడ వెలుగుగా ఉండుటకు మెస్సీయ రానైయున్నాడని యెషయా ప్రవచించాడు. ప్రపంచములో యూదులు కాని వారందరూ అన్యులే. దేవుడు అందరిని ప్రేమిస్తున్నాడు, మరియు ఆయన పంపబోయే మెస్సీయ అందరిని ఆశీర్వదించి భూదిగంతములవరకు రక్షణను అనుగ్రహిస్తాడు.



యెషయా భవిష్యత్తును చూచుట

ఈ కథను మనము బైబిలులో

యెషయా **1, 6, 7, 9, 53** అధ్యాయములు

అధ్యాయములలో చూడగలము

"నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును"
కీర్తనలు 119:130

# ముగింపు

ఈ బైబిల్ కథ మనలను సృష్టించిన అద్భుతమైన దేవుని గురించి తెలియజేస్తుంది. ఆయన ఎవరో తెలుసుకోవాలని దేవుడు నిన్ను కోరుకుంటున్నాడు. మనము చెడుపనులు జరిగించి పాపము చేశామని దేవునికి తెలుసు. పాపమునకు శిక్ష మరణము, కాని దేవుడు నిన్ను బహుగా ప్రేమించి నీ పాపశిక్షను భరించుటకు తన ప్రియకుమారుడైన యేసును సిలువపై మరణించుటకు పంపాడు. ఆ తరువాత యేసు మరణమును జయించి పరలోకమునకు వెళ్లాడు. నీవు యేసుని నమ్మి నీపాపములను క్షమించమని అడిగినయెడల ఆయన నిశ్చయముగా క్షమించి నీయందు నివసించును. నీవు ఆయనతో యుగయుగములు జీవించెదవు.

ఇది నిజమని నీవు నమ్మినట్లయితే దేవునికి ఈలాగు ప్రార్థన చేయుము.

ప్రియమైన దేవా, నీవు దేవుడవని నమ్ముచున్నాను. నా పాపములకొరకు యేసు మరణించి తిరిగిలేచెనని నమ్ముచున్నాను. దయతో నా పాపములను క్షమించి నా జీవితములోనికి వచ్చి యుగయుగములు మీతో ఉండుటకు నాకు నిత్యజీవమును ప్రసాదించుము. నీ బిడ్డగా జీవించుటకు మరియు నీకు లోబడుటకు నాకు సహాయము చేయుము. ఆమెన్!

ప్రతిదినము బైబిలు చదివి దేవునితో మాట్లాడుము.